క్లుప్తంగా

గ్రామాల్లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



కలెవరంలో యానిమేటర్లకు దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిటౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం రూరల్ మండలంలోని గ్రామాల్లో ఘనంగా జరిపారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెవరం గ్రామంలోని పర్లమ్మ గుడి సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తగా 54 మందికి మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుల సౌజన్యంతో యానిమేటర్లు ఆశ కార్యకర్తలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు పిల్లి ఉమాప్రణతి, ఎంపీటీసీ మైలా భానుప్రసాద్, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ తమ్మా శివారెడ్డి, పార్టీ నాయకులు మంచాల శ్రీనివాస్, ఎల్.చినబాబు, ఆదం షఫీ, తుల్లిమిల్లి సువర్ణబాబు, శ్యామేలు, బొనిగల రవి, శ్రీనివాసరెడ్డి, షేక్ బుజ్జి, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ గౌస్, సూరపనేని కల్పన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ కొలకలూరు గ్రామ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేశారు. ఎంపీటీసీ సభ్యులు కాలిశెట్టి ఫణికుమార్, సొసైటీ చైర్మన్ గంపల పెద్దబ్బాయి, మల్లవరపు విజయ్(బాబి), పినపాటి అనిల్, వీరారెడ్డి, కె.రాజయ్య, తులాబంధుల లక్ష్మీ కోటేశ్వరరావు, సుద్దపల్లి ఎర్రబ్బాయి, ఉన్నం సందీప్, కారుమూరి జోజి, దయాకర్, నలకుర్తి జోసఫ్, తదితరులు పాల్గొన్నారు.

■ మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతిని జరిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు, పట్టణ అధ్యక్షుడు పాన్నూరు శశిధరరావు, పి.శివకుమార్, నామన మల్లికార్జునరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొలకలూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన పార్టీ నాయకులు

వైఎస్ ఆశయాలకు అనుగుణంగా జగన్ పాలన

- ఎమ్మెల్యే శివకుమార్
- వాడవాడలా వైఎస్సార్‌కు ఘన నివాళి
- తూములూరులో పేదలకు చీరలు పంపిణీ



వైఎస్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, గ్రామ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు



కొల్లిపరలో వైఎస్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న ఎంపీపీ పద్మావతి

కొల్లిపర: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు అనుగణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల గుండెల్లో చిరకాలం జీవించిన ఏకైక నాయకుడు ఒక్క వైఎస్సార్ మాత్రమే అని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శనివారం వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా మండలంలోని తూములూరు గ్రామం ప్రధాన కూడలిలో ఈమని హరికోటిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివకుమార్ ప్రధాన కూడలిలో ఉన్న వైఎస్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి తో కలసి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 250 మంది పేద మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి వైఎస్సార్ చేసిన పాదయాత్ర రాష్ట్ర ప్రజల తలరాతలే మార్చివేసిందని గుర్తు చేశారు. పేదల ఆరోగ్యానికి భరోసాగా ఆరోగ్యశ్రీ అమలు చేసి వేల మంది ప్రాణాలను రక్షించిన ప్రాణదాతగా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద వాడి బిడ్డను డాక్టర్, ఇంజనీరును చేసి విద్యాదాతగా, రైతులకు ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయానికి సాయం చేసిన అన్నదాతగా రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో దేవుడుగా నిలిచారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని వివరించారు. దుగ్గిరాల మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద వాడికి సంక్షేమం అందాలి అంటే రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మరలా సీఎంగా జగన్‌ను, స్థానికంగా ఎమ్మెల్యేగా శివకుమార్‌ను అఖండ మెజారిటీతో గెలుపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణాబాయ్, ఎంపీటీసీ మర్రెడ్డి మాధవి,అవుతు బసవపున్నారెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు ఆరిగ చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఈమని హరికోటిరెడ్డి, యువ నాయకుడు ఈద హర్షవర్ధన్‌రెడ్డి, పాలకేంద్రం అధ్యక్షులు ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి , పార్టీ గ్రామ కన్వీనర్ బద్దిగం శ్రీనివాసరెడ్డి,మర్రెడ్డి సాంబిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అద్దంకి బోసుబాబు, కొల్లి రాఘవరెడ్డి , భేతాల భూషణం, అవుతు నగేష్‌రెడ్డి, అడపానారాయణ రెడ్డి, , మోర్ల శ్రీను, హరికోటిరెడ్డి యూత్ తదితరులు పాల్గొన్నారు.

■ కొల్లిపర గ్రామం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలసి ప్రధాన కూడలిలో ఉన్న వైఎస్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి సర్పంచ్ పిల్లి రాధిక, ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ కె.శ్రీలత, ఝాన్సీ, ఎ.కృష్ణారెడ్డి , కళ్లం వీరారెడ్డి, మంద్రు రాజు తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివకుమార్ ప్రధాన కూడలిలో ఉన్న వైఎస్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి తో కలసి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 250 మంది పేద మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి వైఎస్సార్ చేసిన పాదయాత్ర రాష్ట్ర ప్రజల తలరాతలే మార్చివేసిందని గుర్తు చేశారు. పేదల ఆరోగ్యానికి భరోసాగా ఆరోగ్యశ్రీ అమలు చేసి వేల మంది ప్రాణాలను రక్షించిన ప్రాణదాతగా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేడ వాడి బిడ్డను డాక్టర్, ఇంజనీరును చేసి విద్యాదాతగా, రైతులకు ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయానికి సాయం చేసిన అన్నదాతగా రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో దేవుడుగా నిలిచారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని వివరించారు. దుగ్గిరాల మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద వాడికి సంక్షేమం అందాలి అంటే రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మరలా సీఎంగా జగన్‌ను, స్థానికంగా ఎమ్మెల్యేగా శివకుమార్‌ను అఖండ మెజారిటీతో గెలుపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణాబాయ్, ఎంపీటీసీ మర్రెడ్డి మాధవి,అవుతు బసవపున్నారెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు ఆరిగ చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఈమని హరికోటిరెడ్డి, యువ నాయకుడు ఈద హర్షవర్ధన్‌రెడ్డి, పాలకేంద్రం అధ్యక్షులు ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి , పార్టీ గ్రామ కన్వీనర్ బద్దిగం శ్రీనివాసరెడ్డి,మర్రెడ్డి సాంబిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అద్దంకి బోసుబాబు, కొల్లి రాఘవరెడ్డి , భేతాల భూషణం, అవుతు నగేష్‌రెడ్డి, అడపానారాయణ రెడ్డి, , మోర్ల శ్రీను, హరికోటిరెడ్డి యూత్ తదితరులు పాల్గొన్నారు.

■ మండలంలో అత్తోట, వల్లభాపురం, మున్నంగి తదితర గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఉన్న వైఎస్ విగ్రహానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

తెనాలిలో ఘనంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి

- పేదలకు దుప్పట్లు, అన్నదానం తదితర సేవాకార్యక్రమాల నిర్వహణ
- వైఎస్ బతికుంటే రాష్ట్ర విభజన జరిగేది కాదన్న ఎమ్మెల్యే అన్నాబత్తుని



కొండవీటి సేవాసమితి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, ఖలేదా నసీమ్



అయితానగర్‌లో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆకస్మిక మరణం తెలుగు ప్రజల దురదృష్టమని, ఆయన జీవించివుంటే రాష్ట్ర విభజన జరిగేది కాదని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. డాక్టర్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని శనివారం తెనాలిలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ సేవాకార్యక్రమాలను నిర్వహించారు. కొండవీటి సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక రణరంగచౌక్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, సేవాసమితి అధ్యక్షుడు పేరం సంజీవరెడ్డి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సేవాసమితి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ తాను బతికుండగా రాష్ట్రం విడిపోదని చేసిన ప్రకటనకు వైఎస్ కట్టుబడి ఉన్నారని, అప్పట్లో రాష్ట్ర విభజనకు ఎవరూ ధైర్యం చేయలేదన్నారు. తర్వాతి పాలకులు రాష్ట్రాన్ని విడగొట్టిన పాపాన్ని మూటగట్టుకున్నారని అన్నారు.

తెలుగుదనం మూర్తీభవించిన రాజశేఖరరెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అంటే ఎలా ఉండాలనేది ఆచరించి చూపారని ఎమ్మెల్యే శివకుమార్ గుర్తుచేశారు. నీటి ప్రాజెక్టులను తీసుకొచ్చి వేలాది ఎకరాలకు సాగునీరు అందించారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చి ఎందరో పేద, బీసీ వర్గాల విద్యార్థుల చదువుకు వైఎస్ అవకాశం కల్పించారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధికి నాంది పలికినట్టు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంతో పేదల ఆరోగ్యానికి కార్పొరేట్ వైద్యాన్ని అందించిన మహానుభావుడు వైఎస్ అన్నారు. అందుకే వైఎస్ మరణించి ఇన్నేళ్లయినా ఇప్పటికీ స్మరించుకుంటున్నారని చెప్పారు. ఆయన ధైర్యాన్ని, తెగువను పుణికిపుచ్చుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమాన్ని మరింత విస్తృతంగా అందిస్తున్నారని వివరించారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలకోసం చేసిన త్యాగాల కారణంగానే ఆయన మరణించి, 14 ఏళ్లయినా ఇంకా ప్రజల గుండెల్లో జీవించే ఉన్నారని చెప్పారు. సేవాసమితి అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలరు పేరం సంజీవరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, జలవనరుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ కావేటి నిర్మల, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, కౌన్సిలర్ షేక్ దుబాయ్‌బాబు, పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు కొమ్ము రాయల్ మాట్లాడారు. కౌన్సిలర్లు ఆవుల కోటయ్య, తాడిబోయిన రామయ్య, దాసరి వీరవసంతరావు, మొగల్ అహ్మద్, షేక్ ఇస్మాయిల్, కో–ఆప్షన్ సభ్యులు బచ్చనబోయిన శ్రీనివాసరావు, పెచ్చింగ్ సుభాని, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు వంపుగళ్ల కృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి కుక్కల ముక్తేశ్వరరావు (వాసు), తాడిబోయిన రమేష్, బూరెల దుర్గాప్రసాద్, కాకి దేవసహాయం, కఠారి హరీష్, కాళిదాసు సత్యం, సిరికృష్ణ, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి న్యాయసలహాదారు గుంటూరు కృష్ణ, ఫరీద్, జకీరా, కాళిదాసు వెంకటేశ్వరరావు, మునిపల్లి వంశీ పాల్గొన్నారు.

అయితానగర్‌లో...

అనంతరం అయితానగర్‌లోని అంబేడ్కర్ బొమ్మ సెంటర్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సముద్రాల పవన్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. అక్కడి అంబేడ్కర్ విగ్రహానికి, వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే శివకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే శివకుమార్ చేతులమీదుగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. అత్తోట చంటి, న్యాయవాది బేతాళ ప్రభాకర్, హయ్యద్‌పేట రాజు, ఎంకే యూత్ సభ్యులు పాల్గొన్నారు.